ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల


జిల్లా వార్తలు

5★★

గురువారం 15 ఫిబ్రవరి 2024

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు 8లో..

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలు, తహసీల్దార్లు 8లో..



మైనర్లూ..జాగ్రత్త..

- పిల్లలకు వాహనమిస్తే ముప్పు తప్పదు
- వాహన యజమానిపైనా చర్యలు
- ఉల్లంఘనను కోర్టులు తీవ్రంగా పరిగణించే అవకాశం
- సరికొత్త విధానం కొనసాగించడానికి పోలీసుల కసరత్తులు
- జిల్లాలో ఇప్పటికే పలు కేసుల నమోదు

జగిత్యాల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా వాహ నాలు నడిపే మైనర్లపై పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. పి ల్లలు డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే తల్లిదండ్రులను జైలు పంపుతామని హె చ్చరిస్తున్నారు. మైనర్లు వాహనం నడుపుతూ బయటకు వచ్చారంటే ఆ తప్పు పూర్తిగా వారిదే కాదు... వారికి వాహనాన్ని ఇచ్చిన తల్లిదండ్రులు, యజమానిదీ తప్పే అంటూ అత్యున్నత న్యాయ స్థానం పలు సందర్భాల్లో స్పష్టం చేసింది. దీంతో పాటు గతంలో అనేక ఉదంతాల్లో మైనర్ డ్రైవింగ్ పలువురి ప్రాణాలు తీసింది. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న జిల్లా పోలీసులు మైనర్ డ్రైవింగ్ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. దీనికి సంబంధించిన కేసుల్లో వాహన యజమానిపైనా కేసు నమోదు చేసి కోర్టుల్లో అభియోగపత్రాలు దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ విధానాన్ని రానున్న రోజుల్లో కొనసాగించనున్నారు. శాంతిభద్రతల విభాగంతో పాటు ట్రాఫిక్ అధికారులు దీన్ని అమలుపై దృష్టి సారించారు.

● జిల్లాలో నమోదైన ఘటనలు..

జిల్లాలో గడిచిన ఏడాది కాలంలో 13 మంది మైనర్‌లు డ్రైవింగ్ కారణంగా మృత్యువాత పడ్డారు. ఇందులో 8 మంది మైనర్లు వివిధ ప్రమాదాల్లో మృతి చెందగా, అయిదుగురు మైనర్లు సెల్ఫ్ యాక్సిడెంట్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. రోడ్డు పక్కన గల చెట్లు, రోడ్డు మధ్యన గల డివైడర్లకు అతివేగంతో అదుపుతప్పి ఢీ కొని మృతి చెందినట్లు తెలుస్తోంది. గత సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా మైనర్ల డ్రైవింగ్ సంఘటనలపై పోలీసులు ఈ చాలన్స్ కేసులు నమోదు చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి 5,432 ఈ-చాలన్ కేసులు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు అంటున్నాయి. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు మైనర్ డ్రైవింగ్ వ్యవహారాల్లో 19 మందిపై ఈ చాలన్స్ విధించడం జరిగింది. గడిచిన సుమారు ఎనిమిది నెలల కాలంలో మైనర్‌లు డ్రైవింగ్ చేయడంలో ముగ్గురు అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. మైనర్లు డ్రైవ్ చేయడం వల్ల 16 మంది వ్యక్తులకు తీవ్ర గాయాలయినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

● బైక్‌లు కొనివ్వాలని పిల్లల ఒత్తిడి...

మైనర్లకు తల్లిదండ్రులు, ప్రైవేటు సంస్థలు, మొబైల్ యాప్‌ల ద్వారా బైక్‌లు, కార్లు కిరాయికి ఇవ్వవద్దని పోలీసులు సూచిస్తున్నారు. బైక్‌లు, కా ర్లు నడుపుతున్న యువకులు, మైనర్లు కొంత మంది తల్లిదండ్రులతో పో ట్లాడి ద్విచక్ర వాహనాలను కొనలాంటూ ఒత్తిడి తెస్తున్నారు. తాము కాలేజీకి బస్సుల్లో వెళ్తున్నామని, స్నేహితులంతా బైక్‌ల్లో వస్తుండడంతో తమ పరువు పోతోందని ఇంట్లో గోల పెడుతున్న సంఘటలు సైతం ఉంటున్నాయి. అలాంటి వారు తొలిసారి పోలీసులకు పట్టుపడితే...మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులనూ పిలిచి కౌన్సిలింగ్‌లు ఇస్తున్నారు. మరోమారు జరిగితే జైలుకు పంపుతామం టూ హెచ్చరిస్తున్నారు.

● మూడో కేటగిరీలో మైనర్ డ్రైవింగ్...

ట్రాఫిక్ పోలీసులు ఉల్లంఘనల్ని ప్రధానంగా మూడు కేటగిరీలుగా వి భజిస్తారు. వాహనం నడిపే వ్యక్తికి ముప్పు కలిగించేవి. ఎదుటి వారికి ముప్పుగా మారేవి, వాహన చోదకుడితో పాటు ఎదుటి వ్యక్తికి ముప్పును తెచ్చిపెట్టేవి. మైనర్ డ్రైవింగ్ మూడో కేటగిరీ పరిధిలోకి వస్తుందని పోలీ సులు వివరిస్తున్నారు. ప్రతీ సంవత్సరం జిలాల్లో నమోదవుతున్న ప్రమా దాలను విశ్లేషిస్తే..ద్విచక్ర వాహనాల కారణంగానే ఎక్కువగా జరుగుతు న్నాయని గుర్తించారు. యువత ఎక్కువగా వినియోగించేది ఈ వాహ నాలే. ఆ తర్వాత స్థానం లైట్ మోటర్ వెహికిల్ అయిన కార్లు, ఇతర వా హనాలు ఉంటున్నాయి. ప్రమాదాల బారినపడుతున్న వాటిల్లో ద్విచక్ర వా హనాల వల్ల జరుగుతున్న ప్రమాదాల్లో వాహన డ్రైవింగ్‌లతో పాటు పాదచారులూ ఎక్కువగా మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా పలు వి ద్యా సంస్థలు పట్టణ శివారులలో ఉండడంతో సొంత వాహనాలపై వాటి వద్దకు వెళ్లి వచ్చే క్రమంలో కొందరు యువకులు మృత్యువాత పడుతు న్నారు.

● మరింత కఠినంగా అమలుకు...

జిల్లాలో మైనర్ల డ్రైవింగ్ అరికట్టడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటివరకు మైనర్ డ్రైవింగ్ సంఘటనల్లో అత్యంత అరుదుగా మాత్రమే కేసులు నమోదు చేసే వారు. అదీ వాహనం నడిపే వ్యక్తిపే చా ర్జిషీట్ దాఖలు చేసే వారు. మోటారు వాహనాల చట్టంలోని 180వ సెక్షన్ ప్రకారం ఓ మైనర్ కానీ, డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తి కానీ వాహనం న డిపితే అతడితో పాటు వారికి వాహనం అందించిన దాని యజమానిని బాధ్యున్ని చేసే అవకాశం ఉంది. మైనర్ నడిపే వాహనం ప్రమాదానికి కా రణం కావడమో, గురికావడమో జరిగితేనే కాదు..ట్రాఫిక్ పోలీసుల త నిఖీల్లో చిక్కినా ఈ తిప్పలు తప్పవు. మోటారు వాహనాల చట్టంలోని 181 సెక్షన్ కింద వీరిపై కేసు నమోదు చేసి, కోర్టులో అభియోగ పత్రాలు దాఖలు చేసే వీలుంది. కోర్టులో నేరం రుజువయితే జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు సైతం ఉన్నాయి.

మైనర్‌లకు బండి ఇస్తే చట్టపరమైన చర్యలు

- సన్ ప్రీత్ సింగ్, జిల్లా ఎస్పీ, జగిత్యాల



మైనర్‌లకు వాహనాలు నడపకూడదు. మైనర్‌లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, వాహన యజమానులపై సైతం చట్టపరమైన చర్యలు తీ సుకోవాల్సి ఉంటుంది. మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలపై ఇన్స్‌పెక్టర్ స్థా యి అధికారి ఆధ్వర్యంలో స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థి దశ నుంచే అవ గాహన కల్పించడానికి ప్రయత్నిస్తున్నాము.

'మన ఇసుక వాహనం'ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతరులు

జగిత్యాల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రారంభించిన 'మన ఇసుక వాహనం'ను వెబ్‌సైట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మన ఇసుక వాహనం వెబ్‌సైట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. మన ఇసుక వాహనం వెబ్ సైట్ పనితీరుపై ముద్రించిన పలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకొని రావడానికి పలు ప్రాంతాల్లో 6 ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ధర్మపురి మండలంలోని రాజారాం, ఆరేపల్లి, కోరుట్ల మండలంలోని పైడిమడుగు, రాయికల్ మండలంలోని కుటిక్యాల, జగన్నాథ్‌పూర్, మల్లాపూర్ మండలంలోని సాతారం, మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, కథలాపూర్ మండలంలోని తక్కళ్లపల్లి గ్రామాల్లో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గూగుల్‌లో మన ఇసుక వాహనం ఓపెన్ చేసి ఇసుకను బుకింగ్ చేసుకుంటే వారికి దూరాన్ని బట్టి చెల్లింపుల ఆధారంగా ఇసుకను సరాఫరా చేస్తామన్నారు. మొబైల్ యాప్ ద్వారా సైతం ఇసుకను ఆర్డర్ చేసుకోవచ్చన్నారు. దీని ద్వారా అక్రమ ఇసుక రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, సీసీజీ డైరెక్టర్ వైఎం గోపాల కృష్ణ, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, డీఆర్‌డీవో సంపత్ రావు, డిప్యూటీ సీఈఓ రఘువరన్, మైనింగ్ ఏడీ విజయ్ కుమార్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ధర్మపురి రాయికల్ తహసీల్దార్లు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, సెంటర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో అపార్ట్‌మెంట్స్



భూమి పూజ నిర్వహిస్తున్న గోవర్ధన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 : జిల్లా ప్రజలందరికి అందుబాటులో సరసమైన ధరలకు, అత్యంత నాణ్యతతో అపార్ట్‌మెంట్స్ అందుబాటులో ఉన్నాయని రాధే రెసిడెన్సి అపార్ట్‌మెంట్ నిర్వాహకుడు గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ధరూర్‌లో బుధవారం రాధే రెసిడెన్సి నూతన అపార్ట్‌మెంట్ నిర్మాణానికి గోవర్ధన్‌రెడ్డి భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. 12 ఏళ్లుగా అపా ర్ట్‌మెంట్ రంగంలో ఉన్న అనుభవంతో నూతన అపార్ట్‌మెంట్‌ను నిర్మిస్తున్నామన్నారు. కావలసిన వారు ఈ నెల చివరిలోగా సంప్రదించాలని కోరారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగూరి దామోదర్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శీలం సురేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు బోగ వెం కటేశ్వర్లు ఉన్నారు.

మైసమ్మ చెరువుకు చేరిన ఎల్లంపల్లి నీరు

కొడిమ్యాల, ఫిబ్రవరి 14 : నారాయణపూర్ నుండి కొడిమ్యాల-కొండాపూర్ గ్రామాల మధ్య ఉన్న మైసమ్మ చెరువులోకి బుధవారం ఎల్లంపెల్లి నీరు చేరింది. చెరువులోకి నీరు చేరటం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగు నీటి కోసం రైతులు కాంగ్రెస్ పార్టీ తరుపున దర్నాలు చేస్తే తప్ప నీటిని విడుదల చేయలేదన్నారు. ప్రస్తుత్తం రైతుల కష్టాలు తెలిసిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం సకాలంలో నీటిని విడుదల చేయించారన్నారు. నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు చెరువు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెజిడెంట్ జీవన్‌రెడ్డి, కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మల్లి ఖార్జున్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ భూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన జగిత్యాల డీఎస్పీ



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎస్పీ

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 : జగిత్యాల డీఎస్పీగా రఘుచందర్ ఇటీవల నియమితులు కాగా బుధవా రం బాధ్యతలు చేపట్టారు. అ నంతరం ఎస్పీ సన్ ప్రీత్ సిం గ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాంతి బధ్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని డీఎస్పీ మాట్లాడారు.

శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ధ్రువపత్రాల అందజేత

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 14 : జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జ్యూట్‌బ్యాగుల తయారీపైన శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది స్వశక్తి మహిళసంఘాల సభ్యులకు సర్టిఫికేట్స్, స్టైఫండ్ లను లీడ్‌బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, ఏపీడీ సుధీర్ లు ప్రధానం చేశారు. లీడ్‌బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి మా ట్లాడుతూ శిక్షణ అనంతరం యూనిట్‌లను నెలకొల్పే మహిళలలకు బ్యాంక్ ద్వారా రుణాలను అందించి పీఎంఇజిపి ద్వారా సబ్సిడీ రుణాలను అందించేలా కృషి చేస్తామన్నారు. ఏపీఎం గంగాధర్, సీసీ మరియా, టీజీబీ బ్యాంక్ మేనేజర్ కార్తీక్, సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తమ్మ, నవ్య, విఓఏలు రాజ్యలక్ష్మీ, భాగ్య, మాస్టర్ ట్రైనర్ స్వప్న, పాల్గొన్నారు.

డీఆర్‌డీవో బాధ్యతల స్వీకరణ

జగిత్యాల, ఫిబ్రవరి 14, (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల డీఆర్‌డీవోగా బుధవారం సంపత్‌రావు బాధ్యతలను స్వీకరించారు. ఇటీవలే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లాకు సంపత్‌రావు బదిలీపై వచ్చారు. ఈమేరకు ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జడ్పీచైర్‌పర్సన్‌ను కలిసిన జిల్లాస్థాయి అధికారులు

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 14 : జిల్లాలో నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించిన జడ్పీ సీఇఓ గౌతంరెడ్డి, డీఆర్‌డీవో సంపత్‌రావు, అడిషనల్ డీఆర్‌డీఓ మదన్‌మోహన్, ఎంపీడీఓలు బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.

బల్దియా వైస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

మండిపడ్డ కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు



అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహిస్తున్న ఆర్‌డీవో

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 : జగిత్యాల బల్దియా వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు సమావేశానికి గైర్హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయింది. జగిత్యాల బల్దియా సమావేశ మందిరంలో బుధవారం ఆర్డీవో నరసింహమూర్తి పర్యవేణలో బలపరీక్ష నిర్వహించారు. ఉదయం 11 గంటలకు బలపరీక్ష నిర్వహించగా కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్‌లకు సంబంధించి 10 మంది కౌన్సిలర్లే హాజరయ్యారు. మొత్తం 48 వార్డులకు గాను మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి పదవికి రాజీనామా చేయడంతో 47 వార్డులున్నాయి.కోరంలో ఉండాల్సిన రెండింట మూడోవంతు కనీసం 31 మంది హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ఆర్డీవో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనీల్ బాబు ఉన్నారు.

పరువు కాపాడేందుకు చక్రం తిప్పిన కవిత....

వారంతా బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లే... కానీ ఆదే పార్టీకి చెందిన వైస్ చైర్మన్ మాకొద్దు అంటూ వారు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. ఇంకేముంది సభ్యులకు కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. 14వ తేదీన అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహించాలని ఆర్డీవోను ప్రత్యేక అధికారిగా నియమించారు. కానీ ఈ సీన్‌ను మొత్తం మార్చేచారు మాజీ సీఎం తనయ ఎమ్మెల్సీ కవిత.. వివరాల్లోకి వెలితే జగిత్యాల బల్దియా వైస్ చైర్మన్‌గా 44వ వార్డుకు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన గోళి శ్రీనివాస్, చైర్ పర్సన్‌గా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన బోగ శ్రావణి ఎన్నికయ్యారు. మూడున్నర సంవత్సరాల అనంతరం శ్రావణి తన పదవితో పాటు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు ఇస్తూ ఏడాది క్రితం అప్పటి కలెక్టర్ రవి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఏడాదిగా వైస్ చైర్మన్ శ్రీనివాస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా పాలనను కొనసాగిస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 29 మంది కౌన్సిలర్లు జనవరి 16న కలెక్టర్ అవిశ్వాస తీర్మానాన్ని చేపట్టాలంటూ వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారరం కోల్పోవడంతో పాటు సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లే వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడాన్ని ఎమ్మెల్సీ కవిత సిరియస్‌గా తీసుకన్నారు. రెండు రోజుల క్రింతం కౌన్సిలర్లను హైదరాబాద్‌కు పిలిపించుకుని సెట్‌రైట్ చేశారు. దీంతో బుధవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానానికి బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో అ విశ్వాసం విగిపోయింది.

మండిపడ్డ కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు..

జగిత్యాల బల్దియా వైస్ చైర్మన్ శ్రీనివాస్‌పై వారి పార్టీకే చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి గైర్హాజరు కావడం పట్ల కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు మండిపడ్డారు. అధికారులతో పాటు మిగతా సభ్యుల సమయాన్ని వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్‌కు కౌన్సిలర్ల మధ్య పాలన పరమైన వివాదాలు రావడంతోనే ఈ అవిశ్వాస తీర్మాణాకి తెరలేపారని ఆరోపించారు. స్వార్ధ రాజకీయాలకు తెరలేపిన వారికి రానున్న రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

వీరజవాన్లకు ఘన నివాళులు



వీరజవ్లాకు కొవ్వొత్తులో నివాళులర్పిస్తున్న ప్రజలు

ధర్మపురి, ఫిబ్రవరి 14: పట్టణంలోని నంది చౌక్ వద్ద పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్లకు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మొదట ర్యాలీ నంది చౌక్ నుంచి బస్ స్టేషన్ వరకు నిర్వహించారు. అనంతరం వీరజవాన్లకు నివాళులర్పించా రు. ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు చందోళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు పారుపెల్లి రాజమల్లయ్య, పోచయ్య, రవికుమార్, పులి ప్రేమిత్, లక్ష్మణ్, శంకర్, రవి, రాము, నరేష్, నర్సయ్య పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ వద్ద యువకులు పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో వీర మరణం పొందిన భారత జవాన్‌లకు బుధవారం అశ్రు నివాళులు అర్పించారు. ఈ దాడి జరిగిన ఫిబ్రవరి 14న బ్లాక్ డేగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగ శ్రీనివాస్, గంప ఆనందం, నరేందర్, చింత కుమార్, సాధిఖ్, ముఖీద్, రజాక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ దేశ సేవ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయని సైనికుల త్యాగాన్ని మనందరం గుర్తించాలని అన్నారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- జగిత్యాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు..
- బైక్ ర్యాలీతో అవగాహన



హెల్మెట్ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 : రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి ద్విచక్ర వాహనాలపై ఎస్పీతో పాటు పోలీసులు హెల్మెట్ పెట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినపుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుం దన్నారు. గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకత, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపడం వల్ల కలిగే అనర్థాలు, తదితర నియమాలపై 110కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 2022 సంవత్సరంతో పోలిస్తే 2023లో 23 రోడ్డు ప్రమాదాల మరణాలు తగ్గాయన్నారు. జిల్లాలో అధికంగా ప్రమాదాలు జరిగే 44 ప్రాంతాలను గుర్తించి వాటిని బ్లాక్ స్పాట్‌లుగా పేర్కొంటూ నివారణ మార్గాలపై వివిధ శాఖల సమన్వయంతో చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం పలువురికి హెల్మెట్‌లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, టౌన్ ఇన్స్‌పెక్టర్ నటేష్, ఇన్స్ పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్సై రాంచంద్రం, ఎన్‌జీవో గన్ శ్యాం ఓజా ఉన్నారు.

అనుమానాస్పదంగా రైతు మృతి


గన్నేరువరం, ఫిబ్రవరి 14, మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు పంబాల కొమురయ్య(55) తన వ్యవసాయ క్షేత్రంలో బుధవారం మృతి చెందాడు. మృతుడి ముఖంపైన చేతులపైన కాలిన గాయాలు ఉండడంతో విద్యుదాఘాతంతో మృతి చెంది ఉంటాడని గ్రామస్థులు అనుకున్నప్పటికీ పడిపోయిన స్థలంలో ఎలాంటి విద్యుత్ తీగలు లేకపోవడంతో రైతు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించేందుకు కరీంనగర్‌కు తరలించారు. పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. తండ్రి మృతిపై అనుమానాలున్నాయని కొమురయ్య కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పంపకాలకు వేళాయే!

» ఢిల్లీలోని ఉమ్మడి ఆస్తుల విభజనకు ముందడుగు

» 19.781 ఎకరాలలో.. ఏపీకి 11.356, తెలంగాణకు 8.245 ఎకరాలు

» తెలంగాణ ప్రతిపాదనకు ఏపీ ఓకే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న ఆస్తుల విభజనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉమ్మడి(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)భవన్ విభజనకు మార్గం సుగమమైంది. మొత్తం 19.781 ఎకరాలలో ఉన్న ఉమ్మడి భవన్ ఆస్తులలో ఏపీకి 11,356 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఏపీ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ స్పందనను కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చొరవతో గత నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ అధికారులతో కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించింది. అనంతరం ఉమ్మడి ఆస్తుల విభజనపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏపీ భవన్ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌తో పాటు అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణకు గురైన ప్రాంతం) ఉన్న 0.512 ఎకరాలు, నర్సింగ్ హాస్టల్ 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 2.396 ఎకరాలు ఏపీకి ఇచ్చేలా ప్రతిపాదన చేశారు. అదే విధంగా శబరి బ్లాక్ కింద ఉన్న 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో ఉన్న 5.245 ఎకరాలు తమకు కేటాయించేలా తెలంగాణ ప్రతిపాదన చేసింది. అయితే తమకు ప్రతిపాదించిన అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణలు) ఉన్న ప్రాంతం(0.512 ఎకరాలు) విలువ దాదాపు రూ.250 కోట్లు అని, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేకపోతే అందుకు సరిసమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్‌లోని భూమి నుంచి కేటాయించాలని ఏపీ షరతు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరుతూ కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది.

58:42 నిష్పత్తిలో పంపకాలు..

ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్‌కు భూములు, భవనాలు సహా దాదాపు రూ.9,913.505 కోట్ల(దాదాపు పది వేల కోట్లు) విలువైన ఆస్తులు ఉన్నాయి. గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ అనే విభాగాల కింద ఉమ్మడి భవన్ ఆస్తులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి బయట ఉన్న ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచారు. కాగా, భవన్ పంపకాలలో ఏపీకి 58.32శాతం, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాల్లో నూతన తెలంగాణ భవన్ నిర్మించేందుకు సిద్ధమవుతోంది.



తమ సోదరుడి పాడె మోస్తున్న మల్లు భట్టి విక్రమార్క, రవి

సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికిన భట్టి

» పాడె మోసి నివాళులు

వైరా, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో మృతిచెందిన విశ్రాంత ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. డాక్టర్ వెంకటేశ్వర్లు సోదరులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఆయన పాడె మోసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రతో ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురానికి తీసుకువచ్చారు. గంటసేపు గ్రామస్థుల సందర్శనార్థం అక్కడ ఉంచారు. ఆ తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీలు

» మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు 95 మంది డీఎస్పీలకు స్థానచలనాలు

» జీహెచ్‌ఎంసీలో కమిషనర్ల బదిలీలు చర్చనీయాంశం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మునిసిపల్‌శాఖ ఉత్తర్వులిచ్చింది. మంగళవారం 40 మంది కమిషనర్లను బదిలీ చేయగా బుధవారం మరో 74 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మునిసిపల్ కమిషనర్ల బదిలీ చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏళ్లుగా జీహెచ్‌ఎంసీ పరిధిలో తిష్టవేసిన పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్థానచలనం కల్పించారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది అసిస్టెంట్ డైరెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ డీఏవోగా అభిమన్యు, భద్రాద్రి కొత్తగూడెం డీఏవోగా బి.బాబూరావు, సూర్యాపేట డీఏవోగా శ్రీధర్‌రెడ్డిని నియమించారు. పలు డివిజన్లకు ఏడీఏలను కూడా మార్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సివిల్, తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం 110 మంది డీఎస్పీలు బదిలీ కాగా రెండో జాబితాలో మరో 95 మందిని బదిలీ చేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సార్వత్రిక సమ్మె

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు, రైతుసంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చాయని పేర్కొన్నాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల తరఫున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐఎంఎల్(ప్రజాపంథా) పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) చలపతిరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

'కాళేశ్వరం' బాధ్యులను ఎందుకు అరెస్టు చెయ్యలే?

» ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాక, ఎన్నికల టికెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కేటీఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బండి సంజయ్ బుధవారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తనకు టికెట్ ఇవ్వడం లేదని తెలుసుకున్న కేసీఆర్.. అజయ్‌రావును తీసుకెళ్లి మీ పేరే పెట్టుకున్నానని ఆయనకు చెప్పి టికెట్ తెచ్చుకున్న మోసగాడు కేసీఆర్ అని విమర్శించారు. అబద్ధాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయాడని ఎద్దేవా చేశారు. అయ్య(కేసీఆర్) ఏక్ నంబర్ అయితే కొడుకు(కేటీఆర్) దస్ నంబరని అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 1,408 కోట్లు నిధులు ఇచ్చిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి ఓటు వేసినట్లేనని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడితే కాంగ్రె‌స్‌కు అధికారం ఇవ్వడం న్యాయమా? అని అడిగారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, ఎన్నికల కోడ్ నెపంతో ఆ పార్టీ నేతలు తప్పించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో 2 లక్షల మందికి 'ముఫ్త్ బిజిలీ'!

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశలో భాగంగా 34,59,585 మందికి ఉచితంగా విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలయితే దాదాపు 2 లక్షల మందికి లబ్ధి చేకూరవచ్చని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వంపై గృహజ్యోతి భారం స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, ప్రతీ నెల 150 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగించేవారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంది. దీనికి రూ.1.10 లక్షలు వ్యయం కానుండగా... రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన రూ.50 వేలు సొంతంగా పెట్టుకోవాలి. 150 యూనిట్ల విద్యుత్ వాడకానికి నెలకు రూ.700 దాకా బిల్లు వచ్చే అవకాశం ఉండగా... సోలార్ యూనిట్‌తో రూ.625 మేర ఆదా అవుతుందని, బిల్లు కేవలం రూ.75 మాత్రమే చెల్లించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. కేంద్ర పథకం కింద రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పు మీద) సోలార్ యూనిట్లు పెట్టుకుంటే... వేసవిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విద్యుత్‌ను సొంతంగా వాడుకోవచ్చు లేదా డిస్కమ్‌లకు విక్రయించుకోవచ్చు. చీకటిపడ్డాక సౌరవిద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది కాబట్టి ఆ సమయంలో బ్యాటరీలో నిల్వ చేసిన కరెంట్‌ను లేదా డిస్కమ్‌లు సరఫరా చేసే కరెంట్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. కాగా, వినియోగదారుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధరను కేంద్రం ఖరారు చేయనుంది.

యూనిట్ల వినియోగం	సోలార్ ప్లాంట్	వ్యయం	కేంద్రం సబ్సిడీ	వినియోగదారుడు భరించాల్సింది
0-100	1 కిలోవాట్	రూ.60 వేలు	రూ.30 వేలు	రూ.30 వేలు
150	2 కిలోవాట్లు	రూ.1.10 లక్షలు	రూ.60 వేలు	రూ.50 వేలు
300	3 కిలోవాట్	రూ.1.65 లక్షలు	రూ.78 వేలు	రూ. 87 వేలు

ముఫ్త్ బిజ్లీ యోజన

ముఫ్త్ బిజ్లీ యోజనలో ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ కిలోవాట్ సోలార్ ప్లాంట్లకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుంది.

భారీగా పెరిగిన సబ్సిడీ

సోలార్ రూఫ్‌టాప్ పథకం ప్రారంభించిన కొత్తలో కేంద్రం 3 కిలోవాట్లదాకా 40 శాతం సబ్సిడీ ఇస్తుండేది. అయితే, క్రమేణా దీనిని తగ్గించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ప్రతి కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున 3 కిలోవాట్లకు రూ.54 వేలు సబ్సిడీ ఇస్తున్నారు. 3 కిలోవాట్ల నుంచి 10 కిలోవాట్ల దాకా కిలోవాట్‌కు రూ.9 వేల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఇక అపార్టుమెంట్లు వంటి గ్రూప్ హౌసింగ్‌కు కిలోవాట్‌కు రూ.9 వేల దాకా సబ్సిడీ లభిస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజనలో సబ్సిడీని భారీగా పెంచారు. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం http://pmsuryaghar.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత ఇంటి పైకప్పు మీద సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు. దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్-హైదరాబాద్) పరిధిలో 80 మంది, ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్-వరంగల్) పరిధిలో 82 మంది సోలార్‌ప్లాంట్ విక్రేతలు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరిన 36 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్/వైరా/సూర్యాపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొత్తగూడెం, సూర్యాపేట మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్‌తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్ల భర్తలు, బంధువులు సుమారు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరంతా బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఏఐసీసీ పరిశీలకుడు రోహిత్‌చౌదరి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 19న కొత్తగూడెం చైర్‌పర్సన్ సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్న నేపథ్యంలో బీఆర్‌ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నో హై డ్రామాల మధ్య సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని బీఆర్‌ఎస్ నిలబెట్టుకున్నప్పటికీ బీఆర్‌ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం చేజారిపోతున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను, ఆమె భర్త దిలీప్‌రెడ్డిని బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రెండు ఇళ్లలో చోరీ

● 50 వేల నగదు, వెండి వస్తువులు అపహరణ

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 14: సిరిసిల్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని మార్తనపేట్ మాజీ సర్పంచ్ వంశీ ఇంట్లో రెండవ అంతస్తులో అద్దెకు ఉంటున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ ఇంట్లో మంగళవారం చోరీ జరిగింది. జిల్లెల్ల వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ ఇంటికి తాళం వేసి శుభకార్యంలో పాల్గొనేందుకు హైద్రాబాద్ వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు తాళం పగులగొట్టి లోనికి చొరబడి ఇంట్లో ఉన్న 50 వేల నగదు, విలువైన వెండి చెంబు, రెండు పళ్లాలు, ఒక దేవుడి చిన్న విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు. ఇంతటితో ఆగకుండా అదే అంతస్తులో అద్దెకు ఉంటున్న మరో ఇంటి తాళం పగులగొట్టి లోనికి చొరబడినప్పటికీ దొంగలకు ఏమీ దొరకలేదు. ఆ తర్వాత మరో ఇంట్లో చోరీకి యత్నించి విఫలమై చివరికి పక్కింటి బానోతు గోపికి చెందిన ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి దానిపై ముగ్గురు దొంగలు పరారయ్యారు. అయితే అదే భవనంలోని మొదటి అంతస్తులో సిరిసిల్ల డీఎస్పీ అద్దెకు ఉంటున్నారు. అయినప్పటికీ దొంగలు ప్రవేశించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు టౌన్‌సీఐ రఘుపతి తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

మల్యాల, ఫిబ్రవరి 14 :మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అమ్ముల సుజాత (56) అనే మహిళ జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకొని బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మల్యాల ఎస్సై తెలిపారు. సుజాత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో బాత్‌రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై రహీం తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



యుగంధర్

ఫైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 14: అల్లూరు గ్రామానికి చెందిన కొయ్యడ యుగంధర్ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాదరావు తెలిపారు. యుగంధర్ ఈ నెల 13వ తేదీ తెల్లవారు జామున అల్లూరులోని ఇంట్లో నుంచి కనిపించకుండా పోయినట్టు సీఐ తెలిపారు. కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని, యుగంధర్ తండ్రి కొయ్యడ రాజమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ పేర్కొన్నారు. యుగంధర్ ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని సీఐ పేర్కొన్నారు.

గంజాయి విక్రయదారుల రిమాండ్

మానకొండూర్, ఫిబ్రవరి 14 : మానకొండూర్‌లో ముగ్గురు గంజాయి విక్రయదారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని చెరువుకట్ట బస్టాండ్ వద్ద మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన వ్యాట అనిల్‌రెడ్డి, మానకొండూర్‌కు చెందిన షేక్ ఇస్మాయిల్, లింగాపూర్‌కు చెందిన ఏకుల భరత్ అనే ముగ్గురు మోటారు సైకిల్‌పై వెళ్తుండగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో వారి వద్ద నుంచి కిలో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని బుధవారం ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

అనుమానాస్పదంగా నాటుకోళ్లు మృతి

చిగురుమామిడి, ఫిబ్రవరి 14: మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లత అనే మహిళా రైతుకు చెందిన 130 నాటు కోళ్లు మృత్యువాత పడ్డాయని స్థానిక ఎస్సై బండి రాజేశ్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సదరు మహిళ తన వ్యవసాయ బావివద్ద వ్యవసాయంతో పాటు నాటు కోళ్ల ఫామ్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తోంది. బుధవారం ఉదయం వెళ్లి చూసే సరికి 130 నాటుకోళ్లు 13ం నాటు కోళ్లు మృతి చెందినట్లు, తనకు అనేక అనుమానాలు ఉన్నాయని బాధితురాలు లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు



గంభీరావుపేటలో ప్రజాహిత యాత్రలో మాట్లాడుతున్న బండి సంజయ్

గంభీరావుపేట, ఫిబ్రవరి 14: కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని తెలిసి కూడా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిందన్నారు. పనులపై నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిన అప్పటి సీఎం కేసీఆర్ సహా బాధ్యులైన బీఆర్‌ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదన్నారు. కాళేశ్వరంపై కేంద్ర, రాష్ట్ర ఇంజనీరింగ్ నిపుణుల బృందం నివేదిక ఇచ్చిందని, విజిలెన్స్ సైతం రిపోర్ట్ ఇచ్చిన తరువాత మళ్లీ అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ గెలుపు ఖాయమని తేలడంతో ప్రజల దృష్టి మళ్లించటానికి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కాళేశ్వరం, కృష్ణా నీటి పంపకాల పేరుతో డ్రామాలు ఆడుతున్నాయని అన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరిపిస్తామని మాట ఎందుకు తప్పుతున్నారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమలం గుర్తుకు ఓటువేస్తే రాముడికి ఓటేసినట్లేనని, మన కల నెరవేర్చిన మోదీని మళ్లీ ప్రధానిని చేద్దామని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితిలో లేదన్నారు. అంతకు ముందు గంభీరావుపేట మండల కేంద్రంలోని పురాతన రామాలయంలో ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు రాణిరుద్రమ, మండల బీజేపీ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామిరాజు ఉన్నారు.

500 కోట్ల భూదాన్ భూములు కబ్జా

గంభీరావుపేట : ఓ అపర మేధావి నాపై ఏది పడితే అది మాట్లాడుతున్నాడని నన్ను గెలికితే నేను ఇంకా ఎక్కువ గెలుకుతానంటూ ఓ బీఆర్‌ఎస్ నేతపై ఎంపీ బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. గచ్చిబౌలిలో రూ.500 కోట్ల విలువ చేసే భూదాన్ భూములు కబ్జా చేసిన విషయం తనకు తెలుసన్నారు. బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లో 20 ఎకరాల భూమి వ్యవహారం, లోటస్ పాండ్ సమీపంలో అధికారులను పిలుపించుకుని నవ్వు ఏమేమి చేస్తున్నావో అంతా తెలుసని అన్నారు. తాను ఎలాంటి అక్రమ దందాలు చేయలేదన్నారు.

ఏసీపీ, సీఐల బదిలీలు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 14: కరీంనగర్ పీటీసీలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జి మహేష్‌బాబును రెండు రోజుల కిందటే రామగుండం ఏసీపీగా బదిలీ చేయగా బుధవారం ఆ పోస్టింగ్‌ను రద్దు చేసి రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్‌బ్రాంచి డీఎస్పీగా నియామకం చేస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అలాగే కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ వి మాధవిని రెండు రోజుల కిందట రామగుండం సీసీఆర్‌బీ ఏసీపీగా బదిలీ చేయగా తాజాగా ఆ బదిలీని రద్దు చేసి తిరిగి కరీంనగర్ సీసీఎస్ ఏసీపీగా నియామకం చేశారు. అలాగే కరీంనగర్ పీటీసీ డీఎస్పీ జి మధును సిద్దిపేట ఏసీపీగా బదిలీ చేశారు.

● జమ్మికుంట సీఐగా వి రవి నియామకమయ్యారు. జమ్మికుంట సీఐగా పనిచేసిన రమేష్‌ను ఇటీవలనే బదిలీ చేయగా అతని స్థానంలో ప్రస్తుం గోదావరిఖని ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న వరగంటి రవిని బదిలీ చేస్తూ మల్టీజోన్-2 ఐజీ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే కరీంనగర్ సీసీఎస్ సీఐగా పనిచేస్తున్న నంద లింగమూర్తిని గోదావరిఖని-2 టౌన్ సీఐగా బదిలీ చేశారు.

మేడిగడ్డ రావడానికి ముఖం చాటేసిన కేసీఆర్



మాట్లాడుతున్న గజ్జెల కాంతం

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 14: మేడిగడ్డ ప్రాజెక్టుకు వచ్చేందుకు కేసీఆర్‌కు ముఖం లేకనే నల్గొండలో సభపెట్టుకున్నారని, ఆయనకు పుట్టుకతోనే అబద్ధాలు ఆడడం అలవాటు అని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెలకాంతం ఆరోపించారు. బుధవారం డీసీసీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ స్కాములు చేయడం కోసం స్కీములు పెట్టాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 35 వేల కోట్ల రూపాయల వ్యయం అయితే, దానిని లక్ష 30 వేల కోట్ల రూపాయలకు పెంచి దోచుకుతిన్నారని ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 17 తేదీన హైదరాబాద్‌లోని సెంటర్ కోర్టులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, నిజమైన ఉద్యమకారుడు అయితే కేసీఆర్ ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. కేసీఆర్ తన కుటుంబ పాలన కోసం పార్టీ పెట్టి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి సెంటిమెంటును వాడుకున్నాడన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ దొంగ దీక్షను నిజమని నమ్మి శ్రీకాంతచారితో పాటు వందల మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు సముద్రాల అజయ్, గజ్జల ఆనంద్‌రావు, కొండ్ర సంపత్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీల రద్దు

● పర్సన్ ఇన్‌చార్జిలుగా అధికారులు

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 14: రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలను రద్దు చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మార్కెటింగ్‌శాఖ వరంగల్ రీజియన్ పరిధిలోని 110 వ్యవసాయ మార్కెట్లకు 48 మార్కెట్ల పాలకవర్గాలు రద్దయ్యాయి. ఇక మిగి లిన పాలకవర్గాలకు గతంతో సమయం ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 198 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమించేందుకు మార్గం సుగమం కాగా.. ఆ మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నాహాలు చేసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించిన విష యం తెలిసిందే. అలాగే పాలకవర్గాలు రద్దు కావడంతో పాలనపరమైన ఇబ్బందులు తలెత్తకుండా మార్కెటింగ్‌శాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించారు. సెలక్షన్ గ్రేడ్ మార్కెట్ కమిటీలకు జేడీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా, స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కమిటీలకు డీడీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా అంతకంటే దిగువస్థాయి మార్కెట్ కమిటీలకు డీఎంవోలు పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా ప్రభుత్వం నియమించింది.

ఉమ్మడి జిల్లాలో రద్దయిన మార్కెట్ కమిటీలు ఇవే..

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి, గంగాధర, గోపాల్‌రావుపేట కమిటీలు, సిరిసిల్ల జిల్లాలోని పోత్గల్, గంభీరావుపేట్, రాచర్ల బొప్పాపూర్, రుద్రంగి, ఇల్లంతకుంట, బోయిన్‌పల్లి, వీర్నపల్లి మార్కెట్ కమిటీలున్నాయి. అలాగే జగిత్యాల జిల్లాలో పెగడపల్లి, వెల్గటూర్, రాయికల్, గొల్లపల్లి, ధర్మపురి, మల్యాల, కథలాపూర్,మేడిపల్లి మార్కెట్ కమిటీలు, పెద్దపల్లి జిల్లాలోని కమాన్‌పూర్, సుల్తానాబాద్, ధర్మారం, మంథని మార్కెట్ కమిటీలు రద్దయిన వాటిలో ఉన్నాయి.

కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్న దగ్గర మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను ఏర్పాటు చేసుకునేందుకు నేరుగా ప్రతిపాదనలు పంపిస్తారు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలున్న చోట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ప్రతిపాదనలు పంపించే అవకాశం ఉంది.

ఎంబీఏ, ఎంసీఏ పరీక్షల షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించనున్న ఎంబీఏ, ఎంసీఏ, మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు ఈనెల 26 నుంచి మార్చి5 వరకు జరగనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్‌వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నవంబర్ 2023న నిర్వహించిన హోటల్ మేనేజ్‌మెంట్ 1,3,5వ సెమిస్టర్ ఫలితాలను పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్, విడుదల చేశారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్www.satavahana.ac.in,http://లోఅందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

బీఎస్సీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జనవరి 2024 నిర్వహించిన బీఎస్‌సి(ఆనర్స్) (కంప్యూటర్ సైన్స్) ఒకటో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. ఫలితాలనుwww.satavahana.ac.inaలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

నేడు జేఎల్‌ఎం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

గణేశ్‌నగర్, ఫిబ్రవరి14: జూనియర్ లైన్‌మెన్ సర్టిఫికెట్ల పరిశీలన, స్తంభం ఎక్కించే పరీక్షలను టీఎస్ఎన్‌పీడీసీఎల్, కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. అభ్యర్థుల చిరునామాలకు పోస్ట్ ద్వారా కాల్‌లెటర్లు పంపించామన్నారు. అందనివారు కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో కాల్‌లెటర్ పొందవచ్చన్నారు. జేఎల్‌ఎం నియామక కమిటీ ద్వారా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, పోలు ఎక్కించడం పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తామని ఎస్ఈ తెలిపారు.

బాలింత మృతి.. బంధువుల ఆందోళన

జమ్మికుంట, ఫిబ్రవరి 14: జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శిశువుకు జన్మనిచ్చిన అనంతరం ఓ బాలింత చికిత్స పొందుతూ మృత్యువాత పడింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని ఆరోపిస్తూ మృతదేహంతో బంధువులు ఆసుపత్రి ఎదుట బుధవారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం తొగరాయి గ్రామానికి చెందిన జుంగోని మానస (24) రెండవ కాన్పు కోసం తల్లిగారి గ్రామం అయిన వీణవంక మండలం శ్రీరాములపేటకు వచ్చింది. ఈ నెల 12న జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ప్రసవం కోసం భర్త శ్రీకాంత్‌తో కలిసి వెళ్లింది. మరుసటి రోజు ఆపరేషన్ చేయగా, మగ శిశువుకు జన్మినిచ్చి అపస్మారక స్థితిలోకి చేరుకుంది. కొద్ది గంటల తర్వాత ఆరోగ్యం విషమించిందని, మెరుగైన చికిత్స నిమిత్తం ఇతర ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా, అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృత్యువాత పడింది. పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకుని వారిని శాంతింపచేశారు. మృతురాలికి భర్త శ్రీకాంత్, రెండేళ్ల కుమారుడు, మగ శిశువు ఉన్నారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

ఆలయాల్లో భారీ సంఖ్యలో అక్షరాభ్యాసాలు

కోరుట్ల, ఫిబ్రవరి 14 : పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. జ్ఞాన సరస్వతీ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ, వినయ్ శర్మ ఆధ్వర్యంలో ప్రధాన కలశపూజ, నవగ్రహ పూజ, సరస్వతి మాత మూలవిరాట్టుకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుస్తక పూజ, విజయ కంకణధారణ, పెన్నులు విద్యార్థులకు అందజేశారు. లిటిల్ జీనియస్ పాఠశాలలో విద్యా, విజ్ఞానం, వివేకం వంటివి జీవితాన్ని మార్చివేస్తాయని ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కరస్పాండెంట్ బండి మహాదేవ్ పేర్కొన్నారు. వాసవి గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మనోజ్, పట్టణ అధ్యక్షుడు నేతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రేగొండ మహేశ్, గురుస్వామి అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అనుబంధ దేవాలయాల్లో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారల సేవలను పుర వీధుల గుండా ఊరేగించారు. అనంతరం సాంప్రదాయ రీతిలో వసంతోత్సవం జరిపారు. అంతకు ముందు గోదావరిలో పవిత్ర స్నానాలు చేసి స్వామి వారలను దర్శించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ వైస్‌చైర్మన్, ఆలయ రినోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, నంబి నరసింహమూర్తి, అశ్విన్, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌శర్మ, సూపరింటెండ్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: మారుతున్న కాలానుగుణంగా ఆధునిక టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకుని విజయాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ అన్నారు. బుధవారం వసంత పంచమి సందర్భంగా మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోని క్యాంపులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయంలోని సరస్వతీ అమ్మవారి విగ్రహానికి విద్యార్థులు, అధ్యాయపక బృందం అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పద్యకవి వెంకట్, అధ్యాపకులు మహిపాల్‌రెడ్డి, కృష్ణబాబు, సరిత, రాజ్యలక్ష్మి, సుధాకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో సరస్వతీ పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్, బాలె శేఖర్‌జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో 6వ వార్డులో గుడికోటలోని వినాయక మందిరంతో పాటు మండలంలోని రామాజీ పేట, మైతాపూర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్ అన్వరీ బేగం, అంగన్‌వాడీ టీచర్లు మిట్టపల్లి పద్మ, ఉమాదేవి, రమాదేవి, సుమలత, పుష్పలత, సుభద్ర, రమాదేవి, నిషిత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

●రాయికల్ మండలంలోని ఇటిక్యాల, తాట్లవాయి అంగన్‌వాడీ కేంద్రాల్లో వసంత పంచమి సందర్భంగా బుధవారం అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం పిల్లలకు పుట్టిన రోజు వేడుకలు జరిపారు. అంగన్‌వాడీ టీచర్లు చెరుకు పార్వతమ్మ, ఏలేటి సుజాత, ఎద్దండి అనురాధ, మామిడి బుజ్జమ్మ, మండలోజి సువర్ణ, సహారా, సుజాత, నీరజ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ధర్మపురిలో స్వామి వారి ఊరేగింపు



కోరుట్లలో మహిళల కుంకుమ పూజలు

మల్యాల: మండలంలోని నూకపల్లి అర్బన్ హౌజింగ్ కాలనీ వద్ద గల శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి ఆలయంలో బుధవారం వసంత పంచమి పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామునే సుప్రభాత సేవ, గణపతి పూజ, అభిషేకాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, విజయ కంకణధారణ తదితర కార్యక్రమాలు చేశారు. ఆలయ ఈవో అంగలి రాజం ధర్మకర్తలు పాల్గొన్నారు.

గొల్లపల్లి: గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవి మాత ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రేణిగుంట రాజేశం, రమేష్, భాస్కరాచారి, శ్రీను, సతీష్ రాజు పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మల్లాపూర్‌లోని వాసవి మాత ఆలయం వార్షికోత్సవ వేడుకలను ఆర్యవైశ్యులు అంగరంగ వైభవంగా జరిపారు. ఆలయంలోని అమ్మ వారికి పంచా మృత అభిషేకాలు, అలంకరణ, పూజలు చేశారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి : పట్టణంలోని పలు దేవాలయాల్లో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వాసవి మాత విద్యా కమిటీ ఆవరణంలోని సరస్వతీ దేవి అమ్మ వారికి ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో సంఘం నాయకులు పంచామృతాభిషేకాలు, అలంకరణ, తదితర పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, గౌరవ అధ్యక్షుడు కోట సుమన్, వాసవి విద్యా కమిటీ కార్యదర్శి బండారి సదాశివకుమార్, సంయుక్త కార్యదర్శులు అరుణ్, కొత్త నవీన్, కోశాధికారి చిలమంతుల శివ, కోట కిరణ్ పాల్గొన్నారు.



మెట్‌పల్లి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాంబాబు

అలరించిన కర్ణాటక సంగీత శతగళార్చన



కీర్తనలు ఆలపిస్తున్న అధ్యాపకురాలు స్వప్నారాణి

కోరుట్ల, ఫిబ్రవరి 14 : పట్టణంలోని వాంగ్మయి శిక్షణాలయం బుధవారం కర్ణాటక సంగీత కీర్తనలతో మారుమోగింది. 130 మంది గాయకులు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. నిజామాబాద్ ప్రభుత్వ కర్ణాటక సంగీత అధ్యాపకురాలు స్వప్నారాణి మాట్లాడుతూ దక్షిణ భారతంలో అనేక రాష్ట్రాల్లో కర్ణాటక సంగీతం బహుళ ప్రాచుర్యంలో ఉందన్నారు. వేణుగోపాలస్వామి ఆలయం నుంచి నగర సంకీర్తనలతో వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. చక్కని శృతితో కీర్తనలు ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. శతగళార్చనలో పాల్గొన్న గాయకులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతంతో పిల్లల్లో సంస్కారం అలవడుతుందని అన్నారు. కొత్త సురేశ్, ఇందూరి సత్యం, బాలె నర్సయ్య, గిన్నెల శ్రీకాంత్, సంగీత అభిమానులు, వాయిలెన్, తబలా, మృదంగం వాయిద్యకారులు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

కోరుట్ల, ఫిబ్రవరి 14 : బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా ఏఐటీయుసీ అధ్యక్షుడు సుతారి రాములు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో మున్సిపల్ కార్మికులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకుని పోస్టర్‌ను విడుదల చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన కనీస వేతనం సుమారు. రు. 26 వేలు, ఈపీఎఫ్ బోర్డు నుంచి కనీస పెన్షన్ రు. 10 వేలు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను విడతల వారీగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. డీజీల్, పెట్రోల్‌పై జీఎస్‌టీ తగ్గించి, పేదలకు ప్రధానమంత్రి అవాస్ యోజన కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్లు రాజు, సాయిలు, సుగుణ, నవీన్, రమేశ్, గంగు ఉన్నారు.

పారిశుధ్యం పనులు నిరంతరం కొనసాగించాలి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 14 : గ్రామాల స్వచ్ఛతకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని ప్రత్యేక అధికారి, నాయబు తహసీల్దార్ రాజమొహ్మమద్ అన్నారు. బుధవారం మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శి నిజాముద్దిన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించారు. గ్రామస్థులు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరి చేరయని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి



కొండ్రికర్లలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపీపీ సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 14 : పార్టీలకు అతీతంగా మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ మారు సాయి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో నీటి కొరత నివారణకు మండలం రూ. లక్ష నిధులతో నూతన బోరు వేయడానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లోని ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల సమన్వయంతో గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజారెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మెండే రమేష్, సీనియర్ నాయకులు పుల్ల చంద్రయ్య, పుల్ల సత్యనారాయణగౌడ్, బద్దం రత్నాకర్‌రెడ్డి, గడ్డం నరస్వ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్లు

కోరుట్ల, ఫిబ్రవరి 14 : కోరుట్ల మున్సిపల్ నూతన కమిషనర్‌గా తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొదట కలెక్టర్ యాస్మిన్‌బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కోరుట్ల నుంచి బదిలీపై వెళ్తున్న రాజేశ్వర్ ఉన్నారు.

మెట్‌పల్లి : మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా తోకటి మోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో 2018 నుంచి 2020 వరకు మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించి పదోన్నతితో మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జగదీశ్వర్‌గౌడ్‌ను బదిలీ చేయగా సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహన్‌ను మెట్‌పల్లికి బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, ఏఈ అరుణ్, సీనియర్ అసిస్టెంట్ అక్షయ్, ఇన్‌చార్జి సానిటర్ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, సిబ్బంది, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

ఘనంగా రాధాగోవర్ధనధారి బ్రహ్మోత్సవాలు



స్వామి వారికి 108 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి, 14 : మండలంలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలోని ఇస్కాన్ మందిరంలో రాధాగోవర్ధన ధారి బ్రహ్మోత్సవాలను నిర్వహకులు శ్రీమాన్ నరహరి ప్రభూజీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. బుధవారం వసంత పంచమి పురస్కరించుకోని ఇస్కాన్ మందిరంలోని స్వామి దర్శనానికి ఉమ్మడి కరీంనగర్, నిర్మల్ జిల్లాలోని భక్తులు తరలివచ్చారు. స్వామి వారికి ఉదయం నుంచి నిర్వాహకులు మహా అభిషేకం, దివ్య ప్రవచనం అనంతరం స్వామి వారికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి మహా హారతి వంటి కార్యక్రమానలు నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

సాయంత్రం స్వామి వారి ఊంజల్ సేవ, ఉత్సవ మూర్తులతో గరుడ వాహన సేవ కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమం లో హరేకృష్ణ భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

భీమారం, ఫిబ్రవరి 14: మండలంలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి క్షుద్ర పూజలు చేసినట్లు ఉన్న ఆనవాళ్లు కలకలం సృష్టిస్తున్నాయి. దీంతో విద్యార్థులతో పాటు స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గది ముందు పసుపు, కుంకుమ, సున్నంతో ముగ్గు వేసి అందులో కోడి గుడ్డు, నిమ్మ కాయలు పెట్టి క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాళ్లు కనిపించాయి. ఇది ఆకతాయిలు చేసిన పనా లేక నిజంగానే క్షుద్ర పూజలు చేశారా అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

ఘనంగా శివ పార్వతుల కల్యాణం

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 14 : మెట్‌పల్లి మార్కండే ఆలయంలో శివ పార్వతుల కల్యాణం పట్టణంలోని పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పురోహితులు ఘనంగా నిర్వహించారు. బుధవారం వసంత పంచమి సందర్భంగా ఆలయంలోని స్వామి వారికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, పుష్పార్చనలు, అలంకరణ, హారతీ తదితర కార్యక్రమాలను ఆలయ పురోహితులు జరిపారు. అనంతరం పురోహితులు వేద మంత్రతోత్సవాల మధ్య శివ పార్వతుల కల్యాణం వైభవంగా సంఘం నాయకులతో వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, పద్మశాలి సంఘం సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారి తీర్థా ప్రసదాలు స్వీకరించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు సంఘం తరుపున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణాధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం, భీమనాథ్ సత్యనారాయణ, సంకు ఆనంద్, బేతు భాస్కర్, సాంబారి ప్రభాకర్, బేతు లక్ష్మణ్, మర్రి భాస్కర్, జోగ జగదీశ్వర్, వాసాల నరేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కొమురయ్య

ధర్మపురి, ఫిబ్రవరి 14: ధర్మపురి మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఆటో యూనియన్ అధ్యక్షులుగా వీరవేణి కొమురయ్య ఎన్నికయ్యారు. స్థానిక ఆటో యూనియన్ సభ్యులు బుధవారం సమావేశం నిర్వహించారు. అనంతరం పలు అంశాలపై చర్చించి, ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో కొమురయ్య అధ్యక్షులుగా గెలుపొందారు. పలువురు ఆటో యూనియన్ సభ్యులు కొముర్యను ప్రత్యేకంగా అభినందించారు. తన గెలుపు కోసం సహరించిన యూనియన్ సభ్యులకు నూతన అధ్యక్షులు కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు.

బోర్‌వెల్ ప్రారంభం

రాయికల్, ఫిబ్రవరి 14: మండలంలోని కొత్తపేట రాజ రాజేశ్వర నాగాలయంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి సురేందర్ నాయక్ బుధవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బోర్‌వెల్‌ను ప్రారంభించారు. అంతకుముందు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎంపీపీ దంపతులు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం గౌడ్, ఆలయ చైర్మన్ దనకంటి ప్రవీణ్, గ్రామ కార్యదర్శి నరేష్, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భీమారం, ఫిబ్రవరి 14: మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ కింద రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అజయ్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి సయ్యద్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలి

మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 14 : రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలని మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. 35వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రెడ్డితో కలిసి ట్రాఫిక్ నిబంధనలపై ప్రయాణికులకు అవగాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణం, మండలాలోని ప్రయాణికలచే పాత బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువతదే దేశ భవిష్యత్ అలాంటి యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి మంచి భవిష్యత్తును కోల్పోకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనా దారులు హెల్మెట్ ధరించాలని, అజాగ్రత డ్రైవింగ్ చేయకుడదని, మద్యం సేవించి, ర్యాస్, రాంగ్ సైడ్ డ్రైవింగ్‌లు చేయకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచనలు చేశారు. ఏఎస్ఐ షేక్‌బేగ్, సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలింపు అడ్డుకోవాలి

సోషల్ మీడియాలో రైతు ఆవేదన

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 14: వాగులో నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండటంతో సమీపంలో ఉన్న పొలాలు కుంగి దెబ్బతింటున్నాయని ఇసుక తరలింపును అడ్డుకోవాలని రైతు శేఖర్‌రెడ్డి బుధవారం సోషల్‌మీడియా వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశాడు. భారీ వరదలతో రెండేళ్ల కింద మండ లంలోని వరద కాలువకు గండి పడడంతో చిట్టాపూర్ గ్రామ శివారుల్లోని సీకట్టుమల్ల వాగు వెంట ఉన్న పొలాలు కొట్టుకుపోయాయి. దీంతో పొలాలతో పాటు వాగులో ఇసుక మేటలు వెలియడంతో అక్రమ వ్యాపారస్థులకు వరంగా మారింది. రెండేళ్ల నుంచి అక్రమంగా ఇసుకను వాగులోంచి తీయడంతో పెద్ద పెద్ద బొందలు ఏర్పడుతున్నాయి.

వాగు మరమ్మతులు చేపట్టాలని మాజీ గ్రామ సర్పంచు బద్దం శేఖర్‌రెడ్డి ఇరిగేషన్, మైనింగ్, రేవెన్యూ అధికారులకు పలు మార్లు సమస్యలను వివరించి వినతి పత్రాలు అంద జేసిన ఆయనకు ఫలితం లభించలేదన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాడు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

కొడిమ్యాల, ఫిబ్రవరి 14 : మండలంలోని పూడూర్ గ్రామంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వసంత పంచమిని పురస్కరించుకొని బుధవారం శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం నుంచి మహిళలు పూజలు చేశారు. అంతక ముందు శివభక్త మార్కండేయస్వామి జయంతిని నిర్వహించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు, గ్రామ ప్రముఖులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో 1983-1984 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులతో నిర్మించిన సరస్వతీ దేవి ఆలయంలో పూజలు చేశారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపేటకు రాత్రి బస్సు ప్రారంభం

రాయికల్, ఫిబ్రవరి 14: రాయికల్ పట్టణంలో రాత్రి పూట ఆర్టీసీ బస్సు సౌకర్యం గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయింది. గ్రామస్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా అధికారులతో మాట్లాడి ప్రత్యేకవ చొరవ చూపి సేవలు పునరుద్ధరించారు. ఈ సందర్భంగా రాయికల్ అంగడి బజార్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపేట బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి దివాకర్, కొయ్యడి మహిపాల్, ఎద్దండి భూమారెడ్డి, బాపురపు నర్సయ్య, గుర్రం మహేందర్ గౌడ్, మామిడిపల్లి రమేష్, ప్రభాకర్, భూమాగౌడ్, రాంరెడ్డి, సుధీర్, మహ్మద్ షాకీర్, మున్నూ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి హుండీ విరాళం

కథలాపూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని భూష ణరావుపేట మర్రవ్వ దేవాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీరాములు రు. 35 వేల విలువైన హుండీని బహూకరించారు. రాజస్థాన్ నుంచి ఈ హుండీ తెప్పించగా బుధవారం గ్రామపెద్దల సమక్షంలో అమ్మవారి సన్నిధిలో ఉంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ముస్కు రాము, వాకిటి రాజరెడ్డి, పూంద్ర ప్రతాప్‌రెడ్డి, మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

మల్యాల, ఫిబ్రవరి 14: మండలంలోని బల్వంతాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి ముత్యపు రమేష్ అనే వ్యక్తి పరీక్ష సామగ్రి ప్యాడ్లు, పెన్నులు తదితరవి అందించారు. అలాగే పాఠశాలలో గల సరస్వతి విగ్రహానికి రమేష్ మరమ్మతులు చేయించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ముత్యాల భాస్కర్‌రెడ్డి ఉపాధ్యాయులు మల్లయ్య, సత్యనారాయణరెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ప్రజా చైతన్య వేదిక మండల అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం సహాయార్థంగా ప్యాడ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల జర్నలిస్టు జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.శోభారాణి, సిబ్బంది రాధ, జయశ్రీ, అరుణ్ శ్రీ, ఇమ్మడి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న డీఎస్పీ

మల్యాల, ఫిబ్రవరి 14: జగిత్యాల నూతన డీఎస్పీగా నియమితులైన రఘుచెందర్ బుధవారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈవో వెంకటేష్ సత్కరించారు. డిఎస్పీ వెంట సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై రహమాన్, ఏఎస్సై చిలుక శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం కొండపైన రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 14 : మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని జగిత్యాల సీడీపీవో వీరలక్ష్మీ అన్నారు. బుధవారం వసంత పంచమి పురస్కరించుకుని జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి అంగన్‌వాడీ కేంద్రపరిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యతోపాటుగా ఆటపాటలు, సృజనాత్మకత లాంటి అంశాలపై శిక్షణ ఇస్తామని ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేలా తల్లితండ్రులు శ్రద్ధచూపాలని కోరారు. సూపరవైజర్ లావణ్య, అంగన్‌వాడీటీచర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ధర్మపురి, ఫిబ్రవరి 14: ధర్మపురి మండలంలోని మగ్గిడి (గొల్లపల్లి) గురుకుల పాఠశాల విద్యార్థులు పి. అవినాష్, కె. రామ్‌తేజ ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ విభాగంలో కబడ్డీ పోటీలో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 16న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారిద్దరు పాల్గొంటారు. క్రీడాకారులను గొల్లపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాజమణి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. శ్రీనివాస్, సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

కోరుట్ల, ఫిబ్రవరి 14 : ఈ నెల 17న హైదరాబాద్‌లోని సెంట్రల్ కోర్టులో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల రౌంట్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ కోరారు. బుధవారం కోరుట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే గత పాలకులు ఉద్యమకారులను విస్మరించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులకు రెండువందల గజాల ఇంటి స్థలంతో పాటు ఇళ్ళు నిర్మిస్తామని ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై టీపీఎస్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం అధ్యక్షతన చర్చించనున్న దృష్ట్యా సమావేశానికి ఉద్యమకారులు హాజరు కావాలని కోరారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలు, తహసీల్దార్లు

మల్యాల, ఫిబ్రవరి 14: మల్యాల నూతన ఎంపీడీవోగా నియమితులైన ఎంపీడీవో అవునూరి స్వాతి బుధవారం భాధ్యతలు చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న అధికారుల బదిలీలలో భాగంగా ఇక్కడి ఎంపీడీవో వెంకటేశం సారంగపూర్ ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. దీంతో కరీంనగర్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న స్వాతి ఇక్కడకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎంపడీవోను ఎంపీవో వాసవి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ ఉద్యోగులు అభినందించారు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం, రూరల్ మండల ఎంపీడీవోలుగా వేముల విజయలక్ష్మీ, నీర్ల రమాదేవి బుధవారం జగిత్యాల మండలపరిషత్ కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోలకు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోలు రవిబాబు, సలీం, సూపరిండెంట్ చౌడారపు గంగాధర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, టైపిస్టులు మాధవి, మంజు, రమ్య, ప్రవీణ్, సిబ్బంది, భాస్కర్, వెంకటరమణ పాల్గొన్నారు.

కొడిమ్యాల: కొడిమ్యాల తహసీల్దార్‌గా పెద్దపల్లి జిల్లా నుంచి బదిలీపై వచ్చిన బి. రాజమణి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. కొడిమ్యాలలో విధులు నిర్వహించిన రవికాంత్ ఎండపల్లికి బదిలీపై వెళ్లారు. తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

●కొడిమ్యాల ఎంపీడీవోగా చొప్పదండి నుంచి బదిలీపై వచ్చిన ఎనుకొండ స్వరూప బుధవారం బాధ్యతలను స్వీకరించారు. కొడిమ్యాలలో విధులు నిర్వహించిన పద్మజరాణి జూలపల్లికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

పెగడపల్లి: మండల పరిషత్ అభివృది అధికారిగా ఎనబోయిన శ్రీనివాస రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరిగిన బదిలీల్లో భాగంగా పెగడపల్లి ఎంపీడీవో జె.పుల్లయ్య ఇల్లం దకుంటకు బదిలీ కాగా, కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డిని పెగడపల్లికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మహేందర్, సూపరిండెంట్ చక్రదర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఏఈ శంషేర్ అలీ, కార్యాలయ సిబ్బంది మనోహర్, తిరుపతి, మనీష్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీనివాస రెడ్డికి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

కోరుట్ల రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవోగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తానని పేర్కొన్నారు.

వెల్గటూర్: వెల్గటూర్ ఎంపీడీవోగా రవీంధర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఈవో భూమయ్య, ఎంపీవో శ్రీనివాస్, అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు శాలువా కప్పి సన్మానించి ఘన స్వాగతం పలికారు. గతంలో ఇదే కార్యాలయంలో సూపరిండెంట్‌గా, ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహించి మళ్లీ ఇక్కడికే ఎంపీడీవోగా రావడం సంతోషంగా ఉందని రవీంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి సహకా రంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆకుల సంజీవ్ రావు కరీంనగర్‌కు బదిలీ అయ్యారు.

మల్లాపూర్: మల్లాపూర్ ఎంపీడీవోగా రాజేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు కార్యాలయం సిబ్బంది, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: గొల్లపల్లి ఎంపీడీవోగా రాంరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన నవీన్‌కుమార్‌ను యాదాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేయగా ఆయన స్థానంలో రాంరెడ్డిని నియమించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సురేష్‌రెడ్డి, సూ పరింటెండెంట్ రవీందర్ రావు, ఏపీవో అనిల్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.